RNI.No. APTEL/2014/57702 ESTD: 1999 www.voodayam.com Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 11-03-2026 బుధవారం | సంపుటి : 12 | సంచిక : 375 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal Follow us on

- జాతర సమయం: మార్చి 10 నుండి 14 వరకు (మంగళవారం నుండి శుక్రవారం వరకు) మొత్తం నాలుగు రోజుల పాటు జరుగుతుంది.
- ముఖ్య ఘట్టం: తొలిరోజు అర్ధరాత్రి పోలేరమ్మ అమ్మవారిని నిలపడంతో జాతర ఘనంగా ప్రారంభమవుతుంది. భక్తుల రద్దీ: సుమారు 10 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా; భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం సెలవు ప్రకటించింది.
- ప్రత్యేక మొక్కులు: భక్తులు చిల్లుల కుండలను నెత్తిన పెట్టుకుని ప్రదక్షిణలు చేయడం అంబలి పోసి మొక్కులు తీర్చుకోవడం ఇక్కడి ప్రత్యేకత.

2



- మొత్తం నిధులు: అనారోగ్యంతో చికిత్స పొందిన లబ్ధిదారుల కోసం మొత్తం రూ. 63,01,952 విలువైన చెక్కులను మంజూరు చేశారు.
- లబ్ధిదారుల సంఖ్య: నియోజకవర్గవ్యాప్తంగా మొత్తం 84 మందికి ఈ 21వ విడత సహాయనిధి చెక్కులను అందజేశారు.
- పంపిణీ: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ స్వయంగా లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు.

2



## పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి బెయిల్ పిటిషన్ కొట్టివేత

**గురజాల,వుదయం:**

పల్నాడు జిల్లా గుండ్లపాడులో జంట హత్యల కేసులో నిందితుడు, వైకాపా నేత పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి బెయిల్ పిటిషన్‌ను గురజాల కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో వెంకట్రామిరెడ్డి ఏ7గా ఉన్నారు. కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయలేమని కోర్టు స్పష్టం చేసింది. గుండ్లపాడుకు చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ మొద్దయ్య, అతని సోదరుడు జవిశెట్టి కోటేశ్వరరావును గతేడాది కొందరు హత్య చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణలోని హుజూర్‌నగర్ జిల్లాలో ఒక వివాహానికి హాజరై బైక్‌పై తిరిగి వెళ్తుండగా.. వెల్దుర్తి మండలం బొదిలవీడు వద్ద వారిని వాహనంతో ఢీకొట్టి హత్య చేశారు. ఈ హత్య వెనుక పిన్నెల్లి సోదరుల హస్తం ఉన్నట్లు అనుమానం ఉండటంతో పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు.

## సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించండి

### అమరావతి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష



తెలుగు వైభవం చాటేలా అమరావతి అభివృద్ధి జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు. క్రీడలు, పర్యాటకానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సీఆర్‌డీఏ అథారిటీ 59వ సమావేశం జరిగింది. భూ కేటాయింపులు సహా వివిధ ప్రతిపాదనలకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపాలన్నారు. మరోవైపు సీబీఎస్ఈ కార్యాలయ నిర్మాణానికి 80 సెంట్ల భూమి కేటాయింపునకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు, పంచాయతీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్‌డీకి 5 ఎకరాల భూ కేటాయింపునకు అనుమతిచ్చింది. సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల పనులకు రూ.2,316 కోట్లకు పాలనా అనుమతులిచ్చింది. రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. **- అమరావతి, వుదయం:**

## బహ్రెయిన్ నుంచి తెలుగు ప్రజల తరలింపు ప్రారంభం

**ఢిల్లీ, వుదయం:**



పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో బహ్రెయిన్‌లో చిక్కుకున్న 600 మంది తెలుగు ప్రజలను స్వదేశానికి రప్పించే ప్రక్రియ ప్రారంభమైంది. ఇవాళ్టి నుంచి రోజూ ఒక విమానంలో స్వదేశానికి చేరుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశంతో గల్ఫ్ ఎయిర్ సంస్థతో ఏపీ భవన్ అధికారులు సంప్రదింపులు జరిపారు. డీజీసీఏ, పౌరవిమానయాన శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సదరు సంస్థ విమాన సేవలు ప్రారంభించింది. ఇవాళ 58 మందిని కొచ్చి విమానాశ్రయానికి తీసుకురానుంది. బుధవారం 138 మందితో మరో విమానం ముంబయి చేరుకోనుంది. బహ్రెయిన్‌లోని తెలుగు సంఘం, భారత రాయబార కార్యాలయం ద్వారా టికెట్లు కొనుగోలు చేసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. అక్కడ చిక్కుకున్న వారంతా సురక్షితంగా స్వదేశానికి చేరేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మరోవైపు.. పశ్చిమాసియాలో చిక్కుకున్న తెలుగు వారికి సహాయం కోసం ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. గల్ఫ్, బహ్రెయిన్ తెలుగు సంఘాల వారితో మాట్లాడి ఏపీ భవన్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటున్నారు.

## నగరపాలక సంస్థల్లో ఏసీబీ సోదాలు




**అమరావతి, వుదయం:**

రాష్ట్రవ్యాప్తంగా పలు నగరపాలక సంస్థల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. శ్రీకాకుళం నగరపాలక సంస్థలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోనూ ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగం చేపట్టిన పనులపై ఫిర్యాదు రావడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. విశాఖ మధురవాడ, గాజువాక టౌన్ ప్లానింగ్ కార్యాలయాల్లోనూ ఏక కాలంలో ఈ సోదాలు చేపట్టారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలోనూ సోదాలు కొనసాగుతున్నాయి.

## ఉగాదికి భగవద్గీత పోటీలు

**గూడూరు,**

కోట మండలం విద్యానగర్ గ్రామంలో ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మికంగా అడుగులు వేసేందుకు శ్రీకారం చుట్టిందని ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నూతన తెలుగు సంవత్సరాది సందర్భంగా మార్చి 19వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు భగవద్గీత పోటీలను జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని, వ్యాసరచన, మరియు కంఠస్థ పోటీలు విద్యార్థులకు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేస్తున్నామని కావున ఈ అవకాశం ఉపయోగించుకునేవారు వారి వివరాలను వెంటనే ఎంవి రావు ఫౌండేషన్ కార్యాలయ సెల్ నెంబర్ కు సంప్రదించి వారి వివరాలను వెంటనే తమ కార్యాలయానికి తెలియజేయాలని ప్రతి ఒక్కరూ 10 రూపాయలు చెల్లించి వారి పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా లీలా మోహన్ కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రధానం మరియు భగవద్గీత పుస్తకాలను అందజేస్తామని హిందూ సాంప్రదాయాలు అంతరించకుండా ప్రస్తుత చిన్నారులకు మన ప్రాసత్యం గురించి తెలియజేసేందుకు ఇది ఒక చక్కని కార్యక్రమమని కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతగా నిలవాలని ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ కోరారు.




**సంప్రదించాలని చిరునామా.**
**ఎం.వి. రావు ఫౌండేషన్.**
**చెందోడు గ్రామం. విద్యానగర్ పోస్ట్.**
**కోట మండలం.**
**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.**
**9440096224.**

## చికెన్ ఫాక్స్ సోకకుండా ముందస్తు హోమియో మందులు పంపిణీ



- **వాకాడు ముస్లిం ప్రాథమిక పాఠశాలలో హోమియో మందులు పంపిణీ చేసిన ఎం.వి.రావు ఫౌండేషన్.**

**గూడూరు,**

మండల కేంద్రమైన వాకాడులోని ముస్లిం వీధిలో ఉన్న ఎం.పి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు చికెన్ ఫాక్స్ సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు హోమియో మందులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ 1 ఆనంద్

హాజరై మాట్లాడుతూ ప్రస్తుత వేసవి సీజన్లో విద్యార్థులకు ముఖ్యంగా అమ్మవారు సోకే అవకాశం ఉన్నందున ఈ చికెన్ ఫాక్స్ సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా చిట్టేడు హోమియో వైద్యాధికారి డాక్టర్ సురేష్ సూచనల మేరకు హోమియో మందులు ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు ప్రతి పాఠశాల విద్యార్థికి అందజేయడం అభినందనీయమన్నారు.

ఒకే ఒక్కడులా ప్రతిరోజూ ప్రతినిత్యం సేవా కార్యక్రమాలు ఏదో ఒక గ్రామంలో చేస్తూ ప్రతి ఒక్కరికి ముఖ్యంగా నిరుపేదలకు సేవనందిస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం ముస్లిం పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులు అందరికీ మూడు రోజులకు సరిపడా హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, ఎంఈఓ 1 ఆనంద్, ఉపాధ్యాయులు జాలాది కిషోర్, పద్మావతి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఏపీలో పురపాలక సంస్థలకు ప్రత్యేక అధికారుల నియామకం

### ఏపీలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారుల నియామకం

**అమరావతి:**




ఏపీ వ్యాప్తంగా 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఇవాళ్టి నుంచి 6 నెలలు లేదా ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యేవరకు ప్రత్యేక అధికారులు పాలన సాగించనున్నారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం, ఒంగోలు, విజయనగరం, మచిలీపట్నం, చిత్తూరు కార్పొరేషన్లలో ప్రత్యేక అధికారుల పాలన సాగనుంది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు.

## అవనిగడ్డ ఎమ్మెల్యే కీలక నిర్ణయం



- **ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయనున్న మండలి బుద్ధప్రసాద్**

**అవనిగడ్డ మార్చి10 (వుదయం ప్రతినిధి):**

కోడూరులో తాను శంకుస్థాపన చేసిన రోడ్డు నిర్మాణం అడ్డుకునే ప్రయత్నంపై ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేయనున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు రూ.22 లక్షలతో కోడూరులోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజల ఉపయోగార్థం రోడ్డు మంజూరు చేసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే, కాంట్రాక్టరును బండే శ్రీను బెదిరించి మిషన్ పంపివేసిన ఘటనపై ఎమ్మెల్యే ఈ మేరకు స్పందించారు. మంత్రులు, నాయకులు తనను శంకుస్థాపన చేయమన్నారని చెప్పి మరో మిషన్ తీసుకువచ్చి ఎటువంటి అధికార పదవి లేని బండే శ్రీను అనే వ్యక్తి శంకుస్థాపన చేయడం శాసనసభ్యుని హక్కులను భంగపరచడం, అవమానించడంగా భావించి ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. శాసనసభ్యుని విధి నిర్వహణలో తలదూర్చకుండా, శాసనసభ్యుని గౌరవ మర్యాదలు ప్రివిలేజ్ కమిటి కాపాడుతుందని భావిస్తున్నట్లు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన గూడూరు జెడ్పిటిసి దంపతులు

**గూడూరు:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని జగనన్న సేవా సమితి అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్పిపి సంయుక్త కార్యదర్శి ఊటుకూరు మహేందర్ రెడ్డి ఆయన సతీమణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్పిపి నెల్లూరు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మరియు గూడూరు జడ్పిటిసి ఊటుకూరు యామిని రెడ్డి, ఈదులపల్లి సుబ్బా నాయుడు, కందుకూరు సర్పంచ్ యనమల శ్రీనివాసులు ,గూడూరు మండల మహిళా అధ్యక్షురాలు మరియు కొమ్మనేటూరు గ్రామ సర్పంచ్ పాలెపు వెంకటమ్మ ఆమె భర్త మరియు వైఎస్ఆర్పిపి నెల్లూరు జిల్లా ఎస్సి విభాగ ప్రధాన కార్యదర్శి పాలెపు గోపాలయ్య జగనన్న ని తాడేపల్లి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. జగనన్న వీరందరినీ ఆప్యాయంగా పలకరించడం జరిగింది. మరియు గూడూరు నియోజకవర్గ క్షేమ సమాచారాలు వీరినించి తెలుసుకోవడం జరిగింది

## డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ ఆర్ బలరాం ఏకగ్రీవ ఎన్నిక





**తిరుపతి, మార్చి 10 (వుదయం ప్రతినిధి):**

దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నిర్మాణ సమావేశం తిరుపతి, బైరాగిపట్టెడ నందు గంధమనేని శివయ్య భవన్లో బి.నాగభూషణం అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి, డి హెచ్ పి ఎస్ జిల్లా ఇంచార్జ్ చిన్నం పెంచలయ్యలు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు దళిత, గిరిజనులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోగా కటిక దారిద్ర్యంలో మగ్గుతున్నారని వీరికి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించి ఉపాధి అవకాశాలు చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నుకోబడినటువంటి నూతన కమిటీ దళిత గిరిజనుల సమస్యలపై స్పందించి ఉద్యమాలు సాగించాలని సూచించి ఎన్నిక కాబడిన జిల్లా నూతన కమిటీని అభినందించారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా బి. నాగభూషణం, అధ్యక్షులుగా డాక్టర్ ఆర్. బలరామ్, ఉపాధ్యక్షులుగా జె.తులసి రాజన్, డి.మహేష్, ఎం. ఆవనాక్షి, ప్రధాన కార్యదర్శిగా చిన్నం కాళయ్య, సహాయ కార్యదర్శులుగా బి.వెంకటరమణ, ఎ మస్తానయ్య, కటారి గోపాల్, కోశాధికారిగా దక్కిలి వరలక్ష్మి తోపాటు 26 మందినీ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సమావేశంలో తీసుకున్న తీర్మానాలు, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి, జనాభా ప్రాతిపదికన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించాలి, దళిత గిరిజన గ్రామాల్లో స్మశాన సమస్యలను పరిష్కరించాలి, దళిత గిరిజనులపై జరుగు దాడులను అరికట్టాలి, గత ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించాలి, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ రుణాలను విడుదల చేయాలనీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి డా.ఆర్. బలరామ్, చిన్నం కాలయ్యలు డిమాండ్ చేశారు. భవిష్యత్తు లో జిల్లాలో తీసుకున్న నిర్ణయాలపై దశలు వారి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

## 12న మంత్రి లోకేష్ జువ్వలదిన్నె రాక



- **సాయంత్రం 4 గంటలకు సాగర్ డిఫెన్స్ శంకుస్థాపన కార్యక్రమం**
- **విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చిన కావలి ఎమ్మెల్యే**

**కావలి, మార్చి 10, వుదయం న్యూస్:**

తెలుగుదేశం పార్టీ యువ నేత, మంత్రి నారా లోకేష్ గారు మార్చి 12వ తేదీ బోగోలు మండలం జువలదిన్నె ఫిషింగ్ హార్బర్ కు విచ్చేస్తున్నారని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద 29 ఎకరాలలో సాగర్ డిఫెన్స్ ఏర్పాటు చేస్తున్నారని, సాయంత్రం 4 గంటలకు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ గారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుతో కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందబోతున్నదని, మరిన్ని పరిశ్రమలు కూడా రానున్నాయని తెలిపారు. తిప్ప సెంటర్ వద్ద నారా లోకేష్ గారికి ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానిద్దామని, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, అల్లూరు మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద బీటెక్ విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

**విజయవాడ మార్చి 10 వుదయం న్యూస్ బ్యూరో:-**

ఆర్థిక ఇబ్బందుల కారణంగా ల్యాప్‌టాప్ లేక ఇబ్బంది పడుతున్న నీరుడు కుందన్ కుమార్ పరిస్థితిని స్థానిక డివిజన్ నాయకులు గద్దె రామమోహన్ దృష్టికి తీసుకెళ్లారని దీనిపై స్పందించిన గద్దె రామమోహన్ విద్యార్థికి లాప్ ట్యాప్ ఇవ్వాలని గద్దె క్రాంతి కుమార్ కి ఆదేశించడంతో మంగళవారం ఉదయం 2వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గద్దె క్రాంతికుమార్ సదరు విద్యార్థికి ల్యాప్ ట్యాప్ అందజేశారు.




ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో పేద విద్యార్థులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో బీటెక్ విద్యార్థి నీరుడు కుందన్ కుమార్‌కు సొంత నిధులతో ల్యాప్‌టాప్ అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుత కాలంలో విద్యలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో కీలకమైందని, పేద విద్యార్థులు కూడా ఆధునిక విద్యను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్యా రంగంలో పలు మార్పులు తీసుకువచ్చి విద్యా వ్యవస్థను ఆధునికీకరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. విద్య ద్వారానే కుటుంబాలు ఉన్నత స్థాయికి చేరుకుంటాయని, సమాజ అభివృద్ధికి కూడా విద్యే ప్రధాన ఆధారమని పేర్కొన్నారు.

**కార్యకర్తకు పరామర్శ**

2వ డివిజన్ కు చెందిన ఎలిసెల సురేష్ బాబు యాక్సిడెంట్‌కు గుర్రైగాయాలతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని పార్టీ కార్యకర్త ఇంటికి గద్దె క్రాంతి కుమార్ వెళ్లి పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ టీడీపీ అధ్యక్షులు దాసరి గాబ్రియేలు, జెనసేన అధ్యక్షులు ముత్యాల కృష్ణ కిషోర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పర్వతనేని రత్నశ్రీ, సుగసాని కృష్ణ ప్రసాద్, నాళం నరేంద్ర, తెల్లా అప్పారావు, ఎలిసెల శేషు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి అభివృద్ధిపై సీఎం సమీక్ష



**అమరావతి, వుదయం:**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో సీఆర్డీఏ అథారిటీ 59వ సమావేశం ప్రారంభమైంది. పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్, సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు హాజరయ్యారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీవోఎంల నిర్ణయాలు, సచివాలయం, హెచ్ఓడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు. ఈపీసీ పద్ధతిన తెలుగు కల్చరల్ సెంటర్ ఏర్పాటుపై సమీక్షించారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై చర్చించారు.

# నేటి నుండి అంగరంగ వైభవంగా కనుపూరు ముత్యాలమ్మ జాతర ప్రారంభం

**గూడూరు:**
ప్రతి ఏటా ఫాల్గుణ మాసం బహుళ పక్షంలో శ్రీ కనుపూరు ముత్యాలమ్మ జాతర
మార్చి 10 నుంచి 14 వరకు కనుపూరు ముత్యాలమ్మ జాతర
10 వ తేదీ మొదటి రోజు మంగళవారం జాతర ప్రారంభం శ్రీపోలేరమ్మ వారి నిలుపు
11 వ తేది రెండో రోజు బుధవారం యార. శ్రీ గురునాధ స్వామి, శ్రీ అంకమ్మ వార్ల ఉత్సవం, గొల్లల వేడుకలు
12 వ తేది మూడో రోజు గురువారం శ్రీ గురునాధ స్వామి ఉత్సవం
13 వ తేదీ నాలుగో రోజు శుక్రవారం శ్రీ పోలేరమ్మను వెళ్ళనంపు ఉత్సవం
జాతరకు సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా
కనుపూరు శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ చిల్లకూరు దశరధ రామిరెడ్డి ఆధ్వర్యంలో జరుగు మొదటి జాతర
భక్తులు కోసం రహదారులు ఏర్పాటు చేసిన చైర్మన్ చిల్లకూరు దశరధ రామిరెడ్డి, ఈ వో నవీన్ కుమార్
ఇటీవల జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్
* భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్యం, రవాణా వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు*
జాతర సందర్భంగా*,
సెలవులు ప్రకటించిన రాష్ట్రా ప్రభుత్వం
తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా తమిళ నాడు నుండి భక్తులు తరలివస్తారు
భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ పరిసరాల్లో విస్తృత ఏర్పాట్లు
నెల్లూరు జిల్లా, చిల్లకూరు మండలం లోని తూర్పు కనుపూరు ముత్యాలమ్మ ఆలయంలో ప్రతి ఏటా అమ్మవారికి ఫాల్గుణ మాసం బహుళపక్షం తృతీయార్థంలో జాతర నాలుగురోజుల పాటు జరుగుతుంది. సోమవారం నాటి అర్థరాత్రి ఆలయానికి తూర్పు దిక్కుగా పోలేరమ్మ అమ్మవారి నిలుపు కార్యక్రమం జరుగుతుంది.ఆరోజు ఉదయం ఘటోత్సవం జరుగుతుంది. తూర్పుకనుపూరుతో పాటుగా ఈదలవారిపాళెం ,పోసినవారిపాళెం, రావులవారిపాళెం, కొమరావారిపాళెంలలో ఘటాలను ఊరేగిస్తారు.
రాత్రి పన్నెండుగంటలకు అందరూ కలిసి గంగమిట్ట వద్దకు చేరుకుంటారు. కుమ్మరి తయారు చేసిన ముత్యాలమ్మ సోదరి అయిన పోలేరమ్మ ప్రతిమను తప్పెట్లు, తాళాల నడుమ రజకులు మోసుకువచ్చి, గంగమిట్ట మీద ఏర్పాటు చేసిన గుడిసెలో కొలువుదీర్చి ఉంచుతారు. గణాచారులు, కుమ్మరులు, తమ్మలి, చాకలి, గొల్లలు కలిసి గాలిగంటల చెట్టు వద్ద అమ్మవారికి కుంభం పోస్తారు. అక్కడే ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించిన అనంతరం తెల్లవారు జామున మూడు గంటల నుంచి నాలుగురోజుల పాటు మంగళ, బుధ, గురు, శుక్రవారాల్లో అందరికీ పోలేరమ్మ దర్శనభాగ్యాన్ని కల్పిస్తారు. భక్తులు చిల్లులున్న కుండలను నెత్తిన పెట్టుకుని ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకుంటారు. ముత్యాలమ్మ అమ్మవారిని శాకంబరిగా అలంకరిస్తారు. సామూహిక పల్లకీ సేవ, పూలంగిసేవ నిర్వహిస్తారు. భక్తులు అంబలి పోసి మొక్కులు తీర్చుకుంటారు
జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కనుపూరులో ప్రసిద్ధ ముత్యాలమ్మ జాతర ఈ నెల 10వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు జరగనుంది. జాతర ఆహ్వాన పత్రికను గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ జాతరకు సుమారు 10 లక్షల మంది




భక్తులు హాజరవుతారని అంచనా వేశారు. భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్యం, రవాణా వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఆలయ పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు శ్రీ ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరధ రామిరెడ్డి ఆధ్వర్యంలో మొదటి జాతర
శ్రీ కనుపూరు ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ గా చిల్లకూరు దశరధ రామిరెడ్డి బాధ్యతలు చేపట్టి ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పూర్తి సహాయ సహకారంతో ఆలయాన్ని పరిసర ప్రాంతాలను ఎంతో అభివృద్ధి చేశారు. ముఖ్యంగా రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేశారు. కోట నుండి సిద్దవరం బ్రిడ్జి వరకు ప్యాచ్ వర్క్ పూర్తి చేయించారు. దింతో ప్రయాణికులు, భక్తులకు ఎటువంటి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేశారు.
ఎమ్మెల్యే ఆదేశాలతో అన్నీ శాఖల అధికారులుతో జాతర ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. గట్టి బందో బస్తు ఏర్పాటు, పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. నాలుగు రోజులు జాతర కనివిని ఎరుగని రీతిలో వైభవంగా నిర్వహించేందుకు దశ రధ రామిరెడ్డి సర్వశక్తులు తో ముందుకు సాగుతూ సంప్రదాయ ప్రకారం జాతర ను విజయవంతం చేసేలా అయన జాతర లోనే దిష్ట వేసి కూర్చున్నారు. వేసవి ఓ ప్రక్క జాతర కు 10 లక్షల మంది వరకు వస్తారు అని అంచనాలు ఉండటం తో అందుకు తగిన చర్యలు చేపట్టారు.
జాతర భక్తులకు ఎమ్మెల్యే పాశిం శుభాకాంక్షలు ఈ ప్రాంతంలో ప్రసద్ధి చెందిన శ్రీ కనుపూరు ముత్యాలమ్మ జాతర మార్చి 10 నుండి ప్రారంభం సందర్భంగా మొదటి నుండి ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆలయ అభివృద్ధికి, రోడ్లు అభివృద్ధి,భద్రత చర్యలు, వసతులు పై దృష్టి పెట్టి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసేలా అయన కృషి చేశారు. గతంలో 5 ఏళ్ళు 2014 నుండి 2019 వరకు అయన ఆధ్వర్యంలో జాతర విజయవంతంగా జరిపించారు. మరలా 2024 నుండి జాతర ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అద్భుతమైన రీతిలో జరిపిస్తున్నారు. ఈ సందర్భంగా జాతర కు వచ్చే భక్తులకు జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరధ రామిరెడ్డి,, ఈ వో నవీన్ కుమార్ లు మరియు కమిటీ బృందం వారు జాతర శుభాకాంక్షలు తెలిపారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి




**63 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**గూడూరు:**
ముఖ్యమంత్రి సహాయనిధి 21వ విడత 84 చెక్కులను లబ్ధిదారులకు క్యాంప్ కార్యాలయం నందు పంపిణీ చేసిన డాక్టర్ పాశిం సునీల్ కుమార్.
అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 63 లక్షల 1 వెయ్యి 952 రూపాయుల 84 చెక్కులను పంపిణీ చేసిన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్.
లబ్ధిదారుని వివరాలు...
*గూడూరు పట్టణంకు చెందిన లబ్ధిదారుల వివరాలు .
పలమణి దినేష్ ,రాణిపేట,81984
చిట్టంశెట్టి వెంకట రమణమ్మ ,జానకి రామ్ పేట,266379
పతి మునిరామయ్య ,విఘ్నేశ్వరపురం,143648
బెల్లంకొండ రవీంద్ర ,తిలక్ నగర్,90716
పావులూరు వెంకటసుబ్బయ్య ,జానకి రామ్ పేట,40795
అద్దేపల్లి సుబ్రహ్మణ్యం ,మాలవ్య నగర్,66604
పమంజుల జాన్సి ,బి.సి. కాలనీ,171300
మల్లెల వెంకట స్వామి ,నరసింగరావు పేట,49548
శాకమూరి చిన నరసింహులు ,అడవి కాలనీ,25655
అరవ శ్రీనివాసులు ,అశోక్ నగర్,31087
గంగీ సెట్టి సుధాకర్ రావు , ఐసిఎస్ రోడ్,84390
కోసూరు రావమ్మ ,బసాహెబ్ పేట,89239,షేక్ రబియా ,పి.ఎస్.ఆర్. పార్క్,95634,
చెరుకూరు భవానీ ,రాణి పేట,47900, కనగలూరు సాయి రామ్ ,ఐసిఎస్ రోడ్,88970, షేక్ ఖాజాబి ,గాంధీ నగర్,24000,కుంపటి సుబ్బమ్మ ,వేములపాలెం,13000,
పురిణి అలివేలమ్మ ,చెంబడిపాలెం,40966,
నలగర్ల విజయ లక్ష్మి ,పశ్చిమ గూడూరు,25541, దాశెట్టి పూర్ణ చంద్రరావు ,మిట్టపాలెం,320708/గెని పి ధమోధరం ,గాంధీనగర్ గ్రామం,267136/
గూడూరు రూరల్ మండలంకు చెందిన లబ్ధిదారుల వివరాలు .....
నర్రా సుబ్రమణ్యం ,పగడాలపల్లి గ్రామం,85000,కరుమంచి నారాయణ ,గాంధీ నగర్ గ్రామం,328003, పోకూరు శ్రీనయ్య ,వెంకటేసుపల్లి గ్రామం,20500, సాలాపాక్షి కామాక్షమ్మ ,చెన్నూరు గ్రామం,33734,
గోర్తల సుజాత ,చెన్నూరుII గ్రామం,23920, సోచ చిన్నయ్య ,చెన్నూరు గ్రామం,42800,
నెల్లూరు ఈశ్వరయ్య ,చెన్నూరు గ్రామం,20524, షేక్ షమీమ్ ,విందూరు గ్రామం,35028
తలారి నారాయణమ్మ ,విందూరు గ్రామం,23920, దేవళ్ల వెంకట రమణయ్య ,41895,
చిల్లకూరు మండలం కు చెందిన లబ్ధిదారుల వివరాలు.....
గెద్దెల పరుశురామయ్య ,ముత్యాలపాడు గ్రామం,249837, షేక్ జకీర్ ,నాంచారమ్మ పేట గ్రామం,33843,అలియా మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ ,పాలిచెర్ల వారి పాలెం గ్రామం,200014,గిద్దలూరు రామచంద్రయ్య ,తిమ్మన గారి పాలెం గ్రామం,26000,ఉడత మాతమ్మ ,చెడిమల గ్రామం,30501,గూడలి శివ వరప్రసాద్ ,తూర్పు కనుపూరు గ్రామం,64879, జగన్నాతి సుభాషిణి ,అన్నంబాక గ్రామం,30028,
చిల్లకూరు రత్నమ్మ ,చిల్లకూరు గ్రామం,71982,కోనేటి విజయ కృష్ణ ,వెల్లపాలెం గ్రామం,23795,జరుగుమల్లి భార్గవ్ బాబు ,చింతవరం గ్రామం,67113,
కొండూరు చంద్రశేఖర్ ,ఎగువరాజు పాలెం గ్రామం,20500,
షేక్ రఫీ , తొనుకుమాల గ్రామం,55800, బత్తల హితేష్ ,వల్లిపేడు గ్రామం,10500,
శ్రీపతి నరసమ్మ ,తీపనూరు గ్రామం,14000, కాల్తూరి లక్ష్మీ కాంతమ్మ ,ఉడతవారి పాలెం గ్రామం,57216, రావుల లక్ష్మమ్మ ,తూర్పు కనుపూరు గ్రామం,50896, జరుగుమల్లి కామేశ్వరి ,వరగలి గ్రామం,117391,
కోట మండలం కు చెందిన లబ్ధిదారుల వివరాలు....
కోటారెడ్డి సౌజన్య ,విద్యానగర్ గ్రామం,21486,షేక్ రహీమునిసాబేగం చైల్డ్ C/o షేక్ బషీరా ,చిట్టేడు గ్రామం ,11000,జూలుగంటి కుమార్ రాజా ,కోట గ్రామం,135000,
సూళ్లూరు విజయ్ కుమార్ ,తిన్నెలపూడి గ్రామం,455184,
ముచ్చకాయల ముని లక్ష్మి ,వెంకన్నపాలెం గ్రామం,30028,
లింగగుంట హరి ప్రసాద్ ,వెంకన్న పాలెం గ్రామం,106151,
రావూరు శ్రీలత ,ఉత్తమ నెల్లూరు గ్రామం,56812,
తోట ఆదిశేషమ్మ ,గోవిందపల్లి గ్రామం ,23920,దైవాల ప్రసన్న కుమార్ ,కోట గ్రామం,139908,
పురిణి మల్లేశ్వరి ,లక్ష్మక్క కండ్రిగ గ్రామం,30028, కర్లపూడి నాగభూషణమ్మ ,లక్ష్మక్క కండ్రిగ గ్రామం ,25920,తూపిలి సుధాకర్ , NP కొత్త పాలెం గ్రామం,21000,
షేక్ షంషాద్ ,చిట్టేడు గ్రామం,23920,
*వాకాడు మండలం కు చెందిన లబ్ధిదారుల వివరాలు.....
ఇంగిలాల రామయ్య ,నెల్లిపూడి గ్రామం,30001, చేవూరు రమేష్ ,సిద్ది గుంట పాలెం గ్రామం,77525
షేక్ ఉమర్ అహ్మద్ , వాకాడు గ్రామం ,23500,కెమిరితి పద్మమ్మ ,వడ్డిపాలెం గ్రామం,30541, మారం రెడ్డి సుమాంజలి ,గంగన్న పాలెం గ్రామం ,116648,ఇంగిలాల నాని ,గంగన్న పాలెం గ్రామం,21924
భటిన కోటమ్మ , గ్రామం,47812..
చిట్టమూరు మండలంకు చెందిన లబ్ధిదారులు వివరాలు....
మోనుబోలు వెంకటేశ్వర్లు ,పిట్టువాని పల్లి గ్రామం,111735,
బీమినేని ముత్తుంజయనాయుడు ,చిట్టమూరు గ్రామం,33795
ఎదురూ మల్లికా ,చిట్టమూరు గ్రామం ,23400,తెరువాయి నాగరాజు ,ఈశ్వరవాక గ్రామం,40076,
బండిలి సుభాషిణి ,చిట్టమూరు గ్రామం,17000, భీమనేని శ్రీనివాసులు ,చిట్టమూరు గ్రామం,20541
పల్లం లక్ష్మీ దేవి ,తాడిమేడు గ్రామం ,95942,నెలవల స్వర్ణ ,మొల్లకలపూడి గ్రామం,166686,
తుపిలి వెంకట రవణమ్మ,గుణపాడు గ్రామం,30028,జిలకర మల్లికార్జున ,అద్దేపూడి గ్రామం,117983,
ముడి అరుణ ,మెట్టు గ్రామం,149757,
యర్రబోతు సుబ్రమణ్యం ,బిజికె పాలెం గ్రామం,25166,
ఉక్కు శ్రీదేవి ,అరూరు గ్రామం,117768,
బెజవాడ అసుతోష్ గారు 25000/...
ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత



**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**
**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**
**72మందికి రూ.74లక్షలు సహాయం**
**కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో**
**1,210మందికి రూ.9.90కోట్లు సహాయం**

**అవనిగడ్డ మార్చి10 (వుదయం ప్రతినిధి):**
పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులు 72మందికి రూ.73,69,679లు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు పేదల వైద్య ఖర్చులకు నియోజకవర్గంలో 1,210మంది లబ్ధిదారులకు రూ .9,90,02,384లు సహాయం అందచేసినట్లు తెలిపారు. పేదలు తమ వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం కోరుతూ సమర్పించే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కారం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ లబ్ధిదారుల తరపున ధన్యవాదములు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా




**అవనిగడ్డ మార్చి10 (వుదయం ప్రతినిధి):**
అవనిగడ్డ మండలం అశ్వరావుపాలెం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం ఆధ్యాత్మిక చైతన్యంతో విరాజిల్లుతోంది. శ్రీ అవధూతేంద్ర భక్తమండలి భజన సమాజం ఆధ్వర్యంలో ఈ ఏడాది జనవరి 26వ తేదీన ప్రారంభమైన 108 రోజుల హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగుతోంది. ప్రతిరోజూ 108 సార్లు చాలీసా పఠించే ఈ క్రతువులో భాగంగా, మంగళవారం నాటికి ఈ కార్యక్రమం 44వ రోజుకు చేరుకుంది. ఈ పూజలో భాగంగా మంగళవారం స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన 2 లక్షల 6 వేల తమలపాకులతో విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. ఈ అపురూప ఘట్టంలో కొండవీటి దిలీప్ అంజలి దంపతులు, దాసినేని శ్రీనివాసరావు రాణి దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించారు. ప్రతిరోజూ గ్రామస్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరవుతూ ఈ ఆధ్యాత్మిక యజ్ఞాన్ని దిగ్విజయం చేస్తున్నారు. గ్రామ ప్రజలు చూపుతున్న చొరవకు, భక్తి తత్పరతకు ఆలయ ధర్మకర్త దాసినేని రామకోటేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. 108 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమం గ్రామంలో శాంతి సౌభాగ్యాలను నింపుతుందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఆటోనగర్‌లో ఇఫ్తార్

**విజయవాడ మార్చి 10 వుదయం న్యూస్ బ్యూరో :** విజయవాడ ఆటోనగర్‌లోని ఎ టి ఎ ఫంక్షన్ హాల్‌లో ఆటోనగర్ టైర్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ మాస ఇఫ్తార్ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్, వంగవీటి రంగా కుమార్తె ఆశా కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసి, ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం ముస్లిం సమాజానికి ఎంతో పవిత్రమైనదని, ఉపవాసం ద్వారా సహనం, క్రమశిక్షణ, మానవత్వం వంటి గొప్ప విలువలు మనకు తెలియజేస్తుందని అన్నారు. పేదవారిని గుర్తు చేసుకుని వారికి సహాయం చేయడం రంజాన్ మాసం గొప్పతనమని తెలిపారు. ఇఫ్తార్ కార్యక్రమాలు సమాజంలో ప్రేమ, ఐక్యతను పెంచే మంచి సంప్రదాయం అని, భారతదేశంలో అన్ని మతాల వారు పరస్పరం గౌరవించుకుంటూ జీవించడం దేశ గొప్పతనమని పేర్కొన్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసం అందరికీ శాంతి, సంతోషం తీసుకురావాలని ఆకాంక్షించారు.



# ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి)**
మార్చి 10వ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన కమిషనర్ మరియు టిడిపి నాయకులు.
ఈరోజు అనగా మార్చ్*10, ఆత్మకూరు మునిసిపాలిటీ పరిధిలోని 05 వార్డులో సీసీ రోడ్డు మరియు డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ గారు , ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు , కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమం పట్ల ఆత్మకూరు మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మీ భూమి - మీ హక్కు



**పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన ఆనం**

**ఆత్మకూరు రూరల్ చేజర్ల (వుదయం ప్రతినిధి)**
మార్చి 10వ తేదీ చేజర్ల మండలం యనమదల గ్రామంలో దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిపారు. తొలుత ఆయన మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పంచాయతీలో 18 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. అలాగే నూతనంగా నిర్మించిన ఆరు గోకులం షెడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిపారు. దేవాదాయ శాఖ నిధులు అయిదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గంగమ్మ దేవస్థానం ప్రహరీ గోడ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే 8,53,631 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో, ఆత్మకూరు డిఎస్పి, టిడిపి సీనియర్ నాయకులు బొల్లినేని హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరినాయుడు, టీడీపీ జిల్లా నాయకులు రావి పెంచల్ రెడ్డి, రావి లక్ష్మి నర్సారెడ్డి, జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చీర్ల వెంకటేశ్వర్లు చేజర్ల మండల ప్రజా ప్రతినిధులు అన్నలూరు శ్రీనివాస్ నాయుడు, సిరాజుద్దీన్, జయంతి నాయుడు, మండల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు,ఆనం అభిమానులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సభ్యత్వం నమోదు గడువు పొడిగింపు

**క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేసిన చల్లా శివా రెడ్డి.**

**కరీంనగర్, మార్చి 10 (వుదయం ప్రతినిధి) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తల శ్రేయస్సు కోసం, కార్యకర్తలను నాయకులుగా మార్చే కార్యక్రమంలో భాగంగా ఉద్యమి సభ్యత్వం కార్యక్రమాన్ని రూపొందించటం జరిగిందని జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి శివారెడ్డి చల్లా తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు గడువు తేదీని మార్చి 17 వరకు పొడిగించినట్లు ఆయన వెల్లడించారు. క్రియాశీలక సభ్యత్వంగా ఉన్న పేరు కాస్త పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉద్యమి,సాధక్, ప్రదాతగా మార్చి పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ బాధ్యతల్లో స్థానం కల్పించనున్నట్లు తెలిపారు.పార్టీ సభ్యత్వం పొందిన వారు ప్రమాదవశాత్తు మరణించిన, ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటూ వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ అని ఆయన చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకూ అన్ని నియోజవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న



కొన్ని కుంటుంబాలకు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ సహాయం అందించారన్నారు. మానకొండూర్ 5 లక్షలు, పెద్దపల్లి 2.5 లక్షలు, 50,000, చొప్పదండి 50,000, హుజురాబాద్ 50,000 పార్టీ నమ్ముకున్న నాయకులకు కార్యకర్తలకు అందించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా జనసేన పార్టీ సభ్యత్వాల సేకరణను ఉద్యమంలా తీసుకున్నామని,రాష్ట నాయకులు రామ్ తాళ్లూరి, శంకర్ గౌడ్ ,జిల్లా ఇంచార్జ్ ఆర్కే సాగర్ నేతృత్వంలో కరీంనగర్ జిల్లాను ముందు వరుసలో నిలుపుతామని శివారెడ్డి చల్లా తెలిపారు. అందుబాటులో ఉన్న నియోజకవర్గ సాధక్ ల ద్వారా జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు.

# గూడూరులో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**గూడూరు**
గూడూరు ఆర్ అండ్ బి ఆఫీస్ పక్కన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద శ్రీమతి సావిత్రిబాయి పూలే 129. వ వర్ధంతి కార్యక్రమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సావిత్రిబాయి పూలే 129.వ వర్ధంతి మరియు షేక్ ఫాతిమా బి వీరిద్దరూ కలసి ఎంతోమంది మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించిన చదువుల తల్లులైన వీరికీ వారీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ వర్ధంతి కార్యక్రమంలో చదువుల తల్లులు సావిత్రిబాయి పూలే మరియు షేక్ ఫాతిమాభి గురించి పలువురు మాట్లాడుతు బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాశీన భాస్కర్ గౌడ్. సిహెచ్ ప్రభాకరు. సిపిఐ పార్టీ ఎస్ కే జమాల్ భాయ్ ముఖ్య అతిథులు సిడిపిఓ ఎస్.కెమహాబూబీ టీ శారదమ్మ మరియు బిఎస్పి కాంగ్రెస్ సిపిఐ పార్టీలు నాయకులు పర్వతాల శీను గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఎల్వి సుబ్బయ్య బీఎస్పీ పార్టీ తదితరులు మాట్లాడుతూ ఈ రోజు మనం భారతదేశంలో మహిళల విద్యకు మార్గం చూపిన గొప్ప సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతిని స్మరించుకుంటూ.. ఆమె భారతదేశంలోని మొదటి మహిళా గురువుగా గుర్తింపు పొందారు. సమాజంలో ఉన్న అజ్ఞానం, అసమానతలను తొలగించడానికి ఆమె మరియు షేక్ ఫాతిమాభి వీరిద్దరూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కొరకు వాళ్లకు విద్యాబుద్ధులు నేర్పించేందు కొరకు జీవితాంతం కృషి చేశారు. ఎన్నో అవమానాలు చేసినా కూడా మహిళలకీ విద్యాబుద్ధులు నేర్పించ ఘనత వీరిదేరని మహిళలు చదవకూడదనే కాలంలో, మహిళలకు విద్య అందించడానికి ఆమె ధైర్యంగా పాఠశాలలు ప్రారంభించారు. ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదురైనా ఆమె వెనక్కి తగ్గలేదు. విద్య ద్వారా సమాజాన్ని మార్చవచ్చని ఆమె నమ్మకం. సావిత్రిబాయి పూలే జీవితము మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది విద్య, సమానత్వం, ధైర్యం ఉంటే సమాజంలో మార్పు తీసుకురావచ్చు అనే ఆలోచన ఆమెది. ఈ రోజు ఆమెను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరికీ విద్య అందే సమాజం నిర్మించేందుకు మనమంతా కృషి చేద్దాం అంటున్నారు ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు ఎల్వి సుబ్బయ్య నాసిన భాస్కర్ గౌడ్ జి వెంకటేశ్వరరాజు గొర్రెపాటి వెంకటేశ్వర్లు సిహెచ్ ప్రభాకర్ జి శశి కుమార్ కే నారాయణ ఎస్ కే జమాల్ భాయ్ జి.రమేష్ ఎస్ కే ఫయాజ్ పి.రమణయ్య సి డి పీ ఓ ఎస్ కే మెహబూబీ పాల్గొన్నారు.

# విద్యుత్ ను పొదుపుగా వాడండి



**ఆత్మకూర్ రూరల్ చేజర్ల (వుదయం ప్రతినిధి)** మార్చి 10వ తేదీ చేజర్ల మండలంలో కరెంటులో జనం బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని డిఇఇ బి చిన్నస్వామినాయక్ తెలిపారు. మంగళవారం ఆయన సిబ్బందితో కలిసి చీర్లవారికండ్రిగ గ్రామంలో తిరిగారు. విద్యుత్ సమస్యలున్నాయా, సిబ్బంది పనితీరు ఎలావుంది, లైన్ మాన్ విధులకు సక్రమంగా హాజరువుతున్నారా లేదా అనే విషయాలపై ఆరాతీశారు. ప్రస్తుతం పంట ఏ దశలో వుంది. ఈ పంట తరువాత ఆరుతది పంటలకు మొగ్గు చూపాలని సూచించారు. 1 కేజీ బియ్యం పండటానికి 25 లీటర్లు నీరు అవసరమవుతుందన్నారు అనవసరంగా విద్యుత్ ను ఉపయోగించవద్దన్నారు. ఇళ్లలో విద్యుత్ ను అవసరం మేరకే ఉపయోగించాలని సూచించారు. కుక్కర్, హీటర్ ల వినియోగం తగ్గించాలన్నారు వీటి వినియోగం ఎక్కువైతే పలురకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడటం నేరమన్నారు. విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సహకరించాలన్నారు. గ్రామస్తులు తెలిపిన సమస్యలను నమోదుచేసుకొని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ లిఖితేష్రెడ్డి, సిబ్బంది శేషాద్రి, శ్రీనివాసులు, కిరణ్, నజీర్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

